# తిలక్ కథలు

## రెండవ భాగం



దేవరకొండ బాల గంగాధర తిలక్

# తిలక్ కథలు

(రెండవ భాగం)

దేవరకొండ బాలగంగాధర తిలక్

కినిగె.కాం

జులై 2012

© D. S. Murthy

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# Contents


కృతజ్ఞతలు 4

గడియారపు గుండెలు 5

పలిత కేశం 10

తీవ్రవాదనాయకుడు 19

కవులరైలు 30

బొమ్మ 31

దొంగ 36

మణి ప్రవాళం 43

# కృతజ్ఞతలు

తిలక్ కథలను ఈ-బుక్‌గా వెలువరించేందుకు అనుమతించిన శ్రీ డి. ఎస్. మూర్తిగారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

- కినిగె

# గడియారపు గుండెలు

రాఘవయ్యకి సిరీ సంపదా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అతను ఆ సిరిని ఉపయోగించే విధానం అందరినీ ఆకర్షించింది.

శర్మ వేసిన బొమ్మలూ, 'రాజు' రాసిన పద్యాలూ. గోపాలం స్థాపించిన సంఘ సంస్కార సమితీ, ఆ వూళ్ళోవున్న పిక్చరు పేలస్ అన్నిటికన్నా, అతని సౌందర్య తృష్ణని వ్యక్తపరచే, 'లలిత' మీద వలపూ - ఇవన్నీ రాఘవయ్య ప్రేమించేవాడు. అందుకే అతణ్ణి 'అపరభోజుడు' అన్నారు.

అయితే. అతనిలోవుండే ఒకే ఒక లోపాన్ని గూర్చి అతనికి తెలియజెప్పాలని నిశ్చయించారు నలుగురూ.

వారు వెళ్ళి రాఘవయ్యతో అన్నారు; "నువ్వు చేసే పనుల్లో హెచ్చు తగ్గులు వస్తున్నాయి. సరీగ్గా టైమ్ కుదరటంలేదు. అదీగాక, ఇటువంటి చక్కటి గదిలో ఆ గోడ అంత ఖాళీగా, పూర్వ సువాసిని లలాటంలా ఉండటం ఏమీ బాగోలేదు. మనకి నిత్యకృత్యాల్లో ఉపయోగపడేది, నీ గదికి అందం తీసుకువచ్చి, అమితమైనకాలాన్ని, తనగుండెలో ఇముడ్చుకో గలిగినటువంటీ, ఎప్పుడూ టిక్కు టక్కుమని ధ్వనిస్తూ, ఏకాంతబాధల్ని పోగొట్టేదీ ఐన గడియారం నువ్వు వెంటనే కొనాలి"

సరి. పెద్ద గడియారం వారం రోజుల్లో గది గోడమీద పెళ్ళి కూతురులాగ తయారైకూర్చుంది.

మొదట్లో ఆ గడియారం ఆ గోడకు ఎంత అందం తెచ్చిందో పరీక్షించాడు. తర్వాత ఆ గడియారాన్ని ఎవరు ఇంత అందంగా చేశారా అనుకున్నాడు. తిరిగి, ఆ గడియార మహాత్యం ఆలోచించాడు; హఠాత్తుగా ఒక రోజున గడియారాన్ని తను అమోఘంగా ప్రేమిస్తోన్నట్లు తెలుసుకొన్నాడు.

మొదటిరోజుల్లో స్నేహితులతో ఇలా అనేవాడు;

'ఒరేయ్ ఈవాళ తొమ్మిదింటి వరకూ తోటలో తిరిగి; పది గంటలకి భోంచేసెయ్యాలిరా!' కాకపోతే ఇప్పుడు 'ఏడయిందా, ఎనిమిదింటివరకూ ఈ పుస్తకాన్ని చదవాలిరా!' అనేవాడు.

తోటలో లలితను కల్సుకొని, 'లలితా! నువ్వు నాకు దేవతవు నిన్ను నేను ప్రేమించాను. నువ్వు మరొహవర్ణానికి చెందినా సరే, పెళ్ళాడి తీర్తాను. నిర్మలమైన ప్రేమకి ప్రపంచంలో ఏమీ అడ్డులేదు!' అని....

తర్వాత -

మిత్రులతో వెన్నెల్లో విహారంచేసి రాత్రి ఆలస్యంగా ఇంటికి వచ్చాడు. పదిగంటలైంది. ఇంకా తను భోజనమే చెయ్యలేదు. తాను చాలా అశ్రద్ధగా వుంటోన్నట్లు తెల్సుకున్నాడు. మరుసటి రోజున మిత్రులతో 'ఒరేయ్, ఎనిమిదింటికి ఇంటికి వెళ్ళిపోవాలిరా! లేకపోతే ఆరోగ్యం చెడిపోతుంది' అని చెప్పి అలాగే చేశాడు.

ఉదయం ఆలస్యంగా లేస్తే 'అరెరే! ఎంత బద్ధకం అలవాటైంది. ఏడు గంటలు దాటిందే' అని విచారించేవాడు. ఆ గడియారాన్ని చూసుకుంటూ, అది లేకమునుపు తనెంత స్వేచ్ఛగా, వెర్రి వెధవలాగ తిరిగిందీ తల్చుకొని, విచారించేవాడు 'కాలం అమూల్యం - Time is Precious' అని రోజుకు ఐదుసార్లేనా అనుకునేవాడు.

'రాజు' ఒకరోజున వచ్చి తను రాసిన పద్యాలు చదివి వినిపించబోయాడు. రెండు మూడు విని రాఘవయ్య ఇలా అన్నాడు. 'రాజూ, భోజనం వేళయిందిరా! తరువాత చదువుదుగానిలే!' అని. అదీగాక అతని కవిత్వంలో దోషాలు పట్టటం మొదలెట్టాడు.

'లలితా,  మన పెళ్ళికి యింకా ఒక యేడాది ఆలస్యం వుంది. అంత వరకూ దూరదూరంగాఎందుకు ఇలా బాధపడటం. నామాట నమ్ము నా హృదయం నువ్వేరగవ్' అని ఆమెతో... సౌఖ్యం అనుభవించాడు. కొన్నాళ్ళయినాక;

ఉదయం ఆరు గంటలకల్లా లేవటం,  మిత్రులతోనూ,  పుస్తకాలతోనూ కాలక్షేపం చేయటం. రాత్రి ఎనిమిదింటికి అతని కొక ఆలోచనతట్టింది. ఈ పధ్నాలుగు గంటల్లో ఎంత ఖర్చు చేశామా అని. ఆలోచించి చూశాడు. పది రూపాయల నాలుగణాలన్నర లెక్కతేలింది. అతని గుండె ఆగిపోవటానికి సిద్ధమైంది. పధ్నాలుగు గంటల్లో అజామత్ ఐపోతుందనుకొన్నాడు. మరునాటినుంచి చితా - ఎకౌంటు తయారు చేశాడు. క్రమంగా రోజు రోజుకూ రెండు రూపాయలు ఖర్చు తగ్గనారంభించింది. గ్రామఫోను రికార్డులు కొనటమూ. సినీమాకి అమితంగా వెళ్ళటమూ మానేశాడు.

'నా పద్యాలు అచ్చు వేయిస్తానన్నావుగదురా;  నీకే కృతి యిస్తాను' అన్నాడు రాజు.

'ఏం చెయ్యనోయ్ (రా' అనటం మానేశాడు.) ఈ యేడాదిఒక్కరైతూ శిస్తు వసూలివ్వలేదు. ఒక పని చెయ్యి! నలుగుర్నీ అడుగు,  నేనూ సాయం చేస్తాను.'

ఒక రోజున రాఘవయ్య తాతగారు వచ్చాడు. ఆయన ఒళ్ళంతా విబూది. హృదయం అంతా బొగ్గు! యజ్ఞం చేయించటంలో అంతటివాడు లేడని ప్రతీతి.

ఒరేయ్. రాఘవా! మన సోమయ్య కూతురు _ మహాలక్ష్మిలా వుంటుందిరా! మాంచి సాంప్రదాయమైన కుటుంబం. ఆరు వేలు కట్నం యిస్తాడురా!' అన్నాడు తాతగారు.

మరుసటి రోజున 'ఆ సంబంధం స్థిరపరచమని' చెప్పాడు రాఘవయ్య. తాతగారు 'తథాస్తు' అన్నాడు.

సుబ్బయ్యశెట్టితో కలిసి వ్యాపారం ప్రారంభించాడు. మంచి రోజున ఇనప్పెట్టె కొని గదిలోవుంచి, లక్ష్మీపూజ ప్రారంభించాడు రాఘవయ్య. ఏజెంట్సు ద్వారా వడ్డీవ్యాపారమూ మొదలెట్టాడు.

గదిలో వున్న ఒక శిల్పమూ, కుషన్ కుర్చీలూ తీయించి ఒక చిన్న గదిలో పడేయించి, ఒక చాపా, ఎకౌంటు పుస్తకాలూ, ఒక గుమాస్తా, వాటి స్థానే వుంచాడు.

శర్మకాని, రాజుకాని, గోపాలంకాని కనపడితే 'చిరునవ్వు' నవ్వేవాడు. క్రమంగా అదీ మానేశాడు.

పెళ్ళి అయిదురోజులయితే ఖర్చు ఎక్కువని, ఒకరోజున పెళ్ళి ఎవరికీ తెలియకుండా చేసుకొచ్చాడు. ఎలాగో లలితకి తెలిసింది. 'నన్ను అన్యాయం చేశావ్! దుర్మార్గుడా ఇప్పుడు నాకు గర్భిణి - అయిదవ నెల.' అని యేడ్చింది. 'గర్భం ధరించటం గొప్ప విశేషమేమీ కాదు. ఏదో మహాకష్టపడినట్లు మాటాడుతున్నావు! పోనీ. మా వర్ణంకాదు నువ్వు. ఓపిక ఉంటే పిల్లాణ్ణి పెంచుకో. లేకపోతే గోదారిలో పడెయ్' అని. నౌకరు చేత ఆమెను పంపించేశాడు. కొన్నాళ్ళకి ఆమె నూతిలో పడి చచ్చిందని వార్త.

ఒకరాత్రి రాఘవయ్య యింట్లో దొంగలు పడి ఏమీ దొరక్క, ఆ గడియారం తీసుకుపోయారు. రాఘవయ్య మిక్కిలి విచారించాడు. కాని తిరిగి గడియారం కొనలేదు. ఉదయం లేస్తాడు, ఎకౌంట్లు సరిచూసుకొంటాడు. ఇంట్లో పిల్లల్ని (ఇద్దరు సంతానం) తిట్టుతాడు. తర్వాత వడ్డీ వ్యాపారం! సుబ్బయ్య శెట్టితో కబుర్లు, రైతుల్ని జడిపించటం - యిలాంటివే రాఘవయ్య పనులు. "ఒరేయ్. ఇప్పుడు టైము ఎంతఅయిందిరా!" అని ఒకడూ. 'రాఘవయ్య శెట్టి ఇంటికి బయలుదేరాడు _ పన్నెండయిందన్నమాట' అని మరోహడూ!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1031**

* * *

**Read other books of Devarakonda Balagandhara Thilak @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=216**